

ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్ కలిసిన అచ్చెన్నాయుడు, పురందేశ్వరి, నాదెండ్ల మనోహర్ కూటమి నేతల విజ్ఞప్తి చేశారు. శాసనసభాపక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకున్నట్లు లేఖ అందజేసిన ఎన్డీయే కూటమి నేతలు.


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం | 12 జూన్ 2024 | పేజీలు 8


నేడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయ బోతున్న నారా చంద్రబాబు నాయుడు మరియు వారి తో పాటు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తున్న వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మైనారిటీ నాయకులు. ఎన్. ఆరిఫ్ అలి... ఈ సందర్భంగా ఆరిఫ్ అలి మాట్లాడుతూ 2014 నుండి 2018 వరకు ఎన్డీఏ తొపొత్తులో ఉండి కేంద్రం తో విభేదించి ప్రత్యేక హెూదా కోసం మోడి మీద యుద్ధం చేసి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన చంద్ర బాబు నాయుడు, 2019 నుండి 2024 వరకు ప్రతిపక్షం లో ఉంది ..2024 మరలా బీజేపీ ఎన్డీఏతో పొత్తు పెట్టుకొని అఖండ విజయాన్ని సాధించారని నేడు కేంద్రంలో బీజేపీ మోడీ మరొక్కసారి అధికారం లోరావడంలో కీలక భూమిక బాబు దేనని గతంలో 25 మంది ఎంపీ లు ఇస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తానన్న జగన్ కేంద్రం ముందు మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలను తనసొంత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారని కానీ నేడు కేంద్రం మోడీ అధికారం కోసం చంద్ర బాబు ముందర మోకరిలల్లె పరిస్థితిలో ఉన్నారని ఇలాంటి మంచి అవకాశం ఉన్నప్పుడు చంద్రబాబు ఏ హామీతో ఎన్డీఏ కి మద్దతు ఇస్తున్నారో, ఆంధ్రప్రదేశ్ ప్రజలకూ, చెప్పవలసిన బాధ్యతవుందనీ చెప్పారు. రాష్ట్రప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ,రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం, రాజధాని నిర్మాణంతోపాటు రాష్ట్రానికి కేంద్రం నుండి రావల్సిన వాటా, విశాఖ ఉక్కు, కడప స్టీల్ ప్లాంట్,రైల్వేజోన్ లను సాధించుకోవాలని. అలాగే ముస్లింల రిజర్వేషన్ల కొనసాగింపు, వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం పటిష్ఠమైన చట్టాలు, చర్యలు తీసుకొని వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని, గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన రాజ్యాంగ విరుద్ధమైన నల్ల చట్టాలైన NRC, CAA, UCCల విషయంలో సమీక్షించి వాటి రద్దు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొని రావాలని పిలుపు నిచ్చారు.. లేని పక్షంలో రాబోవు రోజు ల్లో, రాష్ట్ర ప్రజల తరపున, లౌకికవాదులు, ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. అపారమైన రాజకీయ అనుభ వమున్న చంద్రబాబు నాయుడు,ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని ఎన్నో అవమా నాలు భరించి మరొక్కసారి అధికారం చేపట్టిన బాబుగారు తప్పు చేయరని ఆశిస్తున్నామన్నారు.



**యన్.ఆరీఫ్ అలి**

**రాష్ట్ర మైనార్టీ నాయకులు**

# సూచిక బోర్డులు ఉన్నా..ప్రయోజనం సున్నా

**-పంట పొలాలు పెట్టిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**-చేతివాటం తీసుకోవడంతోనే పొలాలు పెట్టుకునేందుకు సహకరించారంటూ గ్రామస్తుల ఆరోపణలు**

**-అధికారులు ఇప్పటికైనా మేలుకోకుంటే లక్షలు విలువ చేసే ఎకరాల భూములు కైవసం**

**-వీరబల్లి మండలంలోని ఎక్కువగా!**

**అన్నమయ్య (సూర్యవాస్తవం):** అన్నమయ్య జిల్లాలోని పలుచోట్ల రెవిన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాలకు సూచిక బోర్డులు పెట్టినప్పటికీ వాటిని తొలగించేసి రెవెన్యూ అధికారులను కూడా లెక్కచేయకుండా బూములను ఆక్రమించుకుంటూ వాటినే సాగు చేసుకుంటూ పొలాలు పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అంటూ పలుచోట్ల విమర్శిస్తున్నారు. గత కొంతకాలంగా ఇవి ప్రభుత్వ భూములు అంటూ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ బోర్డులు పెట్టినప్పటికీ రాయచోటి పరిసర ప్రాంతంలోని మండలాలలో ప్రస్తుతం ఎక్కడ సూచిక బోర్డులు కానరావడం లేదంటూ పలు మండలాల్లోని ప్రజలు వాపోతున్నారు. ఈ తంతు ఎక్కువగా వీరబల్లి మండలంలోనే జరుగుతోందని ఆ మండలం పరిధిలోని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా వీరబల్లి మండలం వంగిమళ్ళ గ్రామం కల్లే వాండ్లపల్లి సమీపాన ప్రభుత్వ భూమికి సూచిక బోర్డులు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత భూఆక్రమణదారులు పంటపొలాలు పెట్టిన రెవెన్యూ అధికారులు పట్టించుకో వడంలేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు రెవిన్యూ అధికారులకు గ్రామంలోని రైతులు ఫోన్ ద్వారా తెలిపితే పొలం వద్దకు వచ్చి తూతూ మంత్రంగా చూసి వెళ్తున్నారే తప్ప వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలం సూచిక బోర్డు కింద పంట పెడుతున్నారని సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలిసిన నిమకుండి పోతున్నారన్న ఆ రోపణలు రానే వస్తున్నాయి. ప్రభుత్వ స్థలం అనే సూచక బోర్డులు గతంలో రెవిన్య అధికారులు ఏర్పాటుచేసిన వాటిని తొలగించేసి పంటలు సాగుచేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకొని సూచిక బోర్డు స్థానంలో ప్రభుత్వ స్థలం సూచిక బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ స్థలానికి చుట్టూ రాళ్ల కంచితో ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వ స్థలాన్ని కాపాడినవారు అవుతున్నారని అవుతారని గ్రామ ప్రజలు కూడా కోరుతున్నారు ఇలాగే ఉంటే రెవిన్యూలో కిందిస్థాయి ఉద్యోగస్తులు చేతివాటానికి ప్రదర్శిస్తూ



గతంలో రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ స్థలం అంటూ సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన దృశ్యం

మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**పుల్లంపేట (సూర్యవాస్తవం):** రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం అనంతసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని బోటుమీదపల్లి ఎస్టీ కాలనీలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బోటుమీదపల్లి ఎస్టీ కాలనీ గ్రామ ప్రజలందరూ కూడా ఈ సమస్యను గత పది సంవత్సరాల నుండి వచ్చిన ప్రతి ఒక్క అధికారికి, రాజకీయ నాయకులకి చెప్తున్నామని కానీ ఎవరూ పట్టించుకోలేదని ఎన్నికల సమయంలో వస్తారని తర్వాత మా గ్రామం వైపు కన్నెత్తి కూడా ఏ నాయకుడు చూడరని కానీ మీ మీద మాకు నమ్మకం ఉందని రైల్వేకోడూరు నియోజకవర్గంలో సుమారు 110 ఎస్టీ కాలనీలను అతి సుందరంగా అన్ని సౌకర్యాలతో మీరే తీర్చిదిద్దారని మేము తెలుసుకున్నామన్నారు. అలాగే ఎస్టీ



మిగతా 2లో

# దడ పుట్టిస్తున్న జూన్...

**-పిల్లల చదువులకు డబ్బులు పెట్టాల్సిన మాసం**

**-రైతులు కూడా పెట్టుబడి పెట్టే తరుణం -ఎటు చూసినా ఖర్చే...**

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) :** దడ పుట్టిస్తున్న జూన్ నెల... విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులు ఈ నెల అంటేనే వచ్చే ఖర్చు చూసి భయాందోళనలకు గురవుతున్నారు. పిల్లల చదువులకు, రైతులు కూడా పెట్టుబడి పెట్టే తరుణం కావడంతో ఈ ఖర్చులు అంటేనే వారు భయ పడుతున్నారు. వివరాల్లోకెళితే... వేసవి సెలవులు పూర్తి కాగానే పిల్లలు తిరిగి బడిబాట పట్టాల్సి రావడం. అన్నదాతగా పేరొందిన రైతులు పొలం బాట పట్టే సమయం రానే వచ్చింది. తొలకరి సాగుకు రైతన్న ఈనెలలోనే సన్నద్ధమవుతుండగా, విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం సైతం షురూ కానుంది. వ్యవసాయానికి పెట్టుబడి ఎంత అవసరమో, చిన్నారుల చదువులకూ అంతకన్నా ఎక్కువే ఖర్చవుతోంది. ఇది ఏటా జూన్ నెలలో తల్లిదండ్రులకు గుబులు పుట్టిస్తుంది. ఈ రెండింటికీ ఒకేసారి ఖర్చు చేయాల్సిన పరిస్థితుల్లో సామాన్య, మధ్య తరగతి ప్రజానీకం ఇబ్బంది పడుతోంది. పిల్లలను ఎంతో కొంత మంచి పేరున్న స్కూళ్లు, కళాశాలల్లో చదివించాలని తల్లిదండ్రులు ఆశప డుతుంటారు. ఇదే అదునుగా ఆయా యాజమాన్యాలు అధిక మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు.

## గంగ జాతర వేడుకల్లో పాల్గొన్న తగ్గువారి పల్లి సర్పంచ్ పి వాణి ప్రియ



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మం డలం తగ్గువారిపల్లె మేజర్ పం చాయతీలో గంగమ్మ తిరునాళ్ళు అంగరంగ వైభవంగా గ్రామస్తులు జరిపించారు. అమ్మవారికి పొంగళ్లు పెట్టి, మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కు బడు లను తీర్చుకున్నారు. ఇంకొంతమంది అమ్మవారికి జంతుబలి ఇచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకు న్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ పం డుగను అత్యంత వైభవంగా తగ్గువారిపల్లె ప్రజలు ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌పి.వాణిప్రియపాల్గొని అమ్మవారికి పట్టు చీర సారె సమర్పించుకొని అన్నదాన కార్యక్రమాలను భక్తులకు నిర్వహించారు.

## పరిశుభ్రతకు ముందుకు వచ్చిన రామతే అలా ఫౌండేషన్

**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం) :** హిందూపురం పట్టణంలో బక్రీద్ పండుగ పురస్కరించుకొని ఇచ్చే కుర్బానీలలో వచ్చే వ్యర్థాలను శుభ్రపరిచేందుకు రహమతే అలా ఫౌండేషన్ ముందుకు వచ్చినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మౌలానా అబ్దుల్ మాలిక్ దామిక్ కాశ్మీ తెలిపారు ఈ సందర్భంగా అనుమతుల కొరకు అర్జీ హిందూపురం మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ బాబును సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ వ్యర్థాలను పట్టణానికి దూరంగా డంపింగ్ యార్డ్ లో పారేస్తామన్నారు వైస్ చైర్మన్‌జాబి ఉల్ల తదితరులు పాల్గొన్నారు




## విలేఖరులు కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, కమలాపురం
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, రాజుపాళెం

**మైదుకూరు నియోజకవర్గంలో**
మైదుకూరు ఆర్.సి. ఇన్‌చార్జి
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు రూరల్, కలసపాడు,
కాసినాయన, పోరుమామిళ్ళ
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం, వేంపల్లి రూరల్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి రూరల్, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
కలికిరి, గుర్రంకొండ, వాయల్పాడు,
పెద్దమండెం
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి టౌన్,రామసముద్రం

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
తంబళ్లపల్లి ఆర్.సి.ఇన్‌చార్జి
పిటియం, మొలకలచెరువు,
తంబళ్లపల్లె, బి.కొత్తకోట,
పెద్దమండెం, కురుబలకోట
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.com

**ఇర్షాద్ బేగ్**
సెల్ : 76720 42522
8500425222


## శునకాలు( కుక్కలు) అంటే ఆమెకు ఎంతో ప్రేమ

శునకాల కోసం లక్షలు ఖర్చుపెట్టి షెడ్ల నిర్మాణం – చిరుద్యోగి ఆలూరు రమణమ్మ..

**వల్లూరు సూర్య వాస్తవం :** గత 15 సంవత్సరాలుగా శు నకాలు( వీధి కుక్కలు) వాటికోసం తన దగ్గర ఉన్న భోజనం బిస్కెట్లు ఇతర ఆహార పదార్థాలు వాటికి అందివ్వడం వాటితో ఉల్లాసంగా ఉంటూ గడుపుతున్న ఒక చిరుద్యోగి ఆలూరు రమణమ్మ ఈమె భర్త ఆలూరు నరసింహులు జిల్లా పరిషత్ లోని ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పనిచేస్తూ మృతి చెందడంతో భర్త ఉద్యోగాన్ని అధికారులు ఆలూరు రమణమ్మకు ఇచ్చి అటెండర్ గా నియమించారు, ఉద్యోగం చేస్తూనే ఆమె శునకాలు (కుక్కలు)"పై మమ కారం పెంచుకున్నారు,చుట్టూ పక్కల ఉన్న శునకాలను దగ్గరకు తీసుకొని వాటి ఆళ్లనా పాలనా చూసుకుంటూ వాటికి తాను తెచ్చిన ఆహార పదార్థాలను వాటికి అందించడం జరుగుతున్నది, అలాగే ఇంటి దగ్గర కూడా శునకాలను చేరదీస్తూ వాటికి అన్నం వడ్డించడమే కాకుండా వాటికి బిస్కట్లు,వివిధ ఆహార పదార్థాలు అందిస్తూన్నది, మూగజీవాల సంరక్షణకొరకు ఆమె ఒక కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో కడప నగరంలోని మీ సేవలో , 2021లో , కేరింగ్ హెూం డ్స్ ఫౌండేషన్ అనిమల్స్, రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకుంది, ఈ మేరకు ప్రభుత్వ అనుమతి కూడా పొందింది, దీంతో సంస్థలో చైర్మన్‌గా ఆలూరు హేమచంద్ర కుమార్ తో పాటు ఏడు మంది సభ్యులు ఏర్పాటు చేసుకున్నారు, దీంతో ఏడాది కిందట చెన్నూరు మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కమలాపురం – కడప జాతీయ రహదారి ప్రక్కన దుగ్గనపల్లి రెవెన్యూ పొలంలో రైతు రామచంద్రారెడ్డి దగ్గర నుంచి మూడు సంవత్సరాలకు ఎకరా 30 సెంట్లు భూమిని కౌలుకు తీసుకొని శునకాల కోసం షెడ్లు, ఏర్పాటుచేసి, దానికి చుట్టూ ముళ్లకంచ త్రాగునీటి తొట్లు ఏర్పాటు చేసింది, ప్రస్తుతం 60కి పైగా సునకాలను షెడ్లలో పెట్టి వాటికి ఆహార పదార్థాలు అన్ని ఇచ్చేందుకు ఒక సంరక్షకుని ఏర్పాటు చేసింది, ఇప్పటివరకు వాటి సంరక్షణ కొరకు 6 లక్షల వరకు ఆమె తన సొంత నిధులను ఖర్చు చేసినట్లు నిర్వాహకురాలు ఆలూరు రమణమ్మ తెలిపారు, ఇంటిదగ్గర ఆఫీస్ దగ్గర మూగజీవాల సంరక్షణ కేంద్రం



దగ్గర రమణమ్మ కనపడగానే శునకాలు తోక తిప్పుతూ ఆనందం పట్టలేక గంతులు వేస్తూ ఆమె చుట్టూ చేరడం జరుగుతుంది,ముగజీవాలు ఏవి కనిపించినావాటిని దగ్గరకి తీర్చుకొని హక్కున చేర్చుకుంటుంది, సునకాలు అంటేనే భయపడుతున్న ఈ రోజుల్లో వాటిని దగ్గరికి తీసుకోవడం వాటిని సంరక్షిడం,అలాగే వాటికి జబ్బులు చేసిన వాటికి ప్రథమ చికిత్స చేయడంతో పాటు,వాటిని మెరుగైన చికిత్స నిమిత్తం వాటినీ పశువైద్య శాలకు తీసుకువెళ్లేందు బాడుగ వాహనాలను మాట్లాడుకుని వాటికి చికిత్స చేయించడమే కాకుండా దగ్గరుండి వాటి ఆరోగ్యాలను చూసుకుంటుంది,సొంతవారినే చూసుకోని ఈరోజుల్లో శునకాలపై ఆమె చూపిస్తున్న ఆదరణకు పలువురు ఆమెను అభినందిస్తున్నారు, తన జీతంలోనే శు నకాలకు బిస్కెట్లు ,అన్నము, మాంసము, ఇతర పదార్థాలు వాటికి అందించి చేరదీస్తున్నది. సునకాలకు రోగాలు వస్తే పశువైద్య సిబ్బందిని పిలిచి వైద్యం చేయిస్తుంది, తన సొంత డబ్బులతో ఇదంతా చేస్తున్న ఆమె ఇద్దరు పిల్లలు ఆమెను ఏమి అనకపోగా వారు కూడా ఆమెకు చేదోడు వాదోడుగా ఉంటూ శునకాలను చూసుకోవడం జరుగుతుంది, ప్రస్తుతం మూగజీవాల సంరక్షణ కేంద్రం వద్ద త్రాగునీటి సదుపాయం లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా శునకాలకు నీటిని





తెప్పిస్తున్నది, అలాగే ఆమె శునకాల కోసం రెండు ఎకరాలు స్థలం కేటాయించాలని స్పందనలో చాలాసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపింది , స్థలం కేటాయిస్తే అన్ని రకాల మూగజీవులను సంరక్షించే బాధ్యత తీసుకుంటానని ఆమె అంటున్నారు, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మూగజీవాల సంరక్షణ కొరకు తమ వంతు సహాయం చేస్తారని, మూగజీవాల తాగునీటి కొరకు, అలాగే అవసరాల కొరకు ఒక బోర్ అవసరమని, అదేవిధంగా సునకాలను వైద్య చికిత్స కొరకు ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ఏదైనా వాహనం దాతలు ఇచ్చి ఆదుకుంటారని, ఎవరైనా మూగజీవాలకు ఆర్థిక సహాయం చేస్తారని ఆర్థిక సాయం చేసేవారు ఆలూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు. కడప. అకౌంట్ నెంబర్ 91 16 43 40432.ఫోన్ పే నెంబర్. 97 0 3 16 74 24. మూగజీవాల సంరక్షణ కోసం తమ వంతు అందరూ చేయూతనివ్వాలని రమణమ్మ కోరుకుంటున్నది..

## నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

**హిందూపురం టౌన్ జూన్ 11(సూర్యవాస్తవం) :** నీట్ పరీక్ష 2024 ఫలితాలు నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రులు నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నం దున నీటి పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నెంబర్లతో కూడిన ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం




కనుక నీట్ పరీక్ష నిర్వహణ ఎన్ టి ఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీటి పరీక్షల ఫలితాలపై అనేక గందరగోళాలు అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడుబాబావలి ఎస్ఎఫ్ఐ నాయకులు జై చంద్ర ప్రదీప్ బాబా ఫక్రుద్దీన్ సుభాష్ హేమంత్ శశి కుమార్ వినయ్ నాగరాజు రోహిత్ పాల్గొన్నారు.

## నేటి నుంచి బాల రాజు పల్లెలో పంచమ వార్షి కోత్సవములు

**కాశి నాయన, సూర్యవాస్తవం:** కడప జిల్లా శ్రీ అవధూత కాశి నాయన మండలంలో నీబాలరాజు పల్లెగ్రామంలోనేటి నుండి రెండు రోజుల పాటు బుధ, గురు వారాలలో 12, 13తేదీలలో శ్రీ మద్ గణపతి, పోలేరమ్మ,సీతా లక్ష్మణ,హనుమత్సమేత, రామచంద్రుల వారి పంచమ వార్షి కోత్సవ ఉత్సవములు నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో 12బుధవారం ఉదయం 9.30 గంటల నుండి 1.00గంటవరకు పూజాకార్యక్రమాలు, మధ్యహ్నం1.00గంటనుండితీర్థ ప్రసాదాలు, అంకురా రోహణ,మత్సంగ్రహనము, అగ్ని ప్రతిష్ట, కుం కుమార్చన, తీర్థ ప్రసాదవినియోగము లుసాయంత్రం 4.00గంటలకు కలసపాడు కోలాట గురువు కాతా సురేంద్ర నాథ రెడ్డి ఆధ్వర్యంలో బాలరాజు పల్లె వారిచే కోలాటం నిర్వహించబడును.13గురువారం ఉదయం 8.00గంటల నుండి రాత్రి 10.00గంటల వరకు అవా హిత శాంతి హెూమములు, రాత్రి పది గంటలకు స్వాములవారి కళ్యాణ మహెూత్సవం రాత్రి 12.00 గంటలకు పూర్ణాహుతి కార్య క్రమాలు జరుప నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 13గురువారం మధ్యాహ్నం 2.00గంటలనుండిబండలాగుడుపందాలు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పందె ములలో పాల్గొను వారు మధ్యాహ్నం 1.00లోపు 800రూపా యలు ప్రవేశ రుసుము చెల్లించి పేర్లను నమోదు చేసి కొనవలేననితెలిపారు.బండలాగుడుపందెంలో గెలుపొం దిన వారికి ప్రథమ బహుమతి 1లక్ష రూపాయలు రెండవబహుమతి70వేలు మూడవ బహుమతి 40వేలు నాలుగవ బహుమతి 20వేలు ఐదవ బహుమతి 10వేల రూపాయలు బహుక రించ నున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు.సీనియర్‌యెద్దులకుమాత్రమే ప్రవేశం వుం టుందని,నిబంధనలుపాటించవలసివుందని, తుది నిర్ణయంకమిటీవారిదేననితెలిపారు.ఉత్సవాలు జరిగే రెండు రోజులుఅన్నసంతర్పణకార్యక్రమం వుంటుం దని,భక్తాదులెల్లరుఅధికసంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలనిఉత్సవకమిటీగ్రామ పెద్దలు తెలిపారు. సంప్ర దించవలసినసెల్‌నంబర్ యాంకర్: 9963429928.